క్లుప్తంగా

'వేగవంతంగా ధాన్యం కొనుగోలు చేయండి'

కంచిలి: ప్రభుత్వం ద్వారా చేపడుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలని రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ హనుమంతు అరుణ్‌కుమార్‌ను ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి కోరారు. నియోజకవర్గంలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పరిశీలించడానికి శనివారం విచ్చేసిన ఆయనను కరాపాడు టోల్ గేట్ వద్ద కలిసి వినతిపత్రం అందజేశారు. సకాలంలో కొనుగోళ్లు చేపట్టకపోవడం వలన దళారులు ప్రవేశించి, ధాన్యం తూకంలో 2 నుంచి 5 కిలోలు వరకు అధికంగా తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఒడిశా రాష్ట్రం నుంచి తక్కువ ధరకు ధాన్యం ఆంధ్రా మిల్లులకు తెచ్చుకొని, ఆంధ్రా రైతుల ఈ-పాస్‌లను వాడుకోవడంతో కొంతమంది లాభాలు ఆర్జిస్తున్నారని తెలియజేశారు. పరిస్థితిని పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు.

విద్యార్థులకు దుస్తుల వితరణ



విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

కోటబొమ్మాళి: మండలంలోని దంత గ్రామానికి చెందిన గొండు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు గొండు మురళీ తన కుమార్తె ప్రణతి జ్ఞాపకార్థం రానున్న సంక్రాంతి పండగను పురస్కరించుకొని దంత, దాసరిపేట ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 131 మంది విద్యార్థులకు దుస్తులను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దంత యూపీ పాఠశాల హెచ్‌ఎం గొండు నారాయణరావు మాట్లాడుతూ గతేడాది సంక్రాంతికి గొండు ఛారిటబుల్ ట్రస్టు వారు పాఠశాల అదనపు భవనం పునరిన్మాణానికి రూ.4 లక్షల ఆర్థిక సాయమందించారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ గొండు చాందిని, ఉపాధ్యాయులు జగన్మోహనరావు, రమణ, జ్యోతి, కొత్తమ్మతల్లి కమిటీ ప్రత్యేక ఆహ్వానితుడు బాడాన గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

గృహహక్కు పథకంతో మేలు



పట్టాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ దేవదాస్‌రెడ్డి

కంచిలి: జగనన్న శాశ్వత గృహహక్కు పథకంతో లబ్ధిదారులకు మేలు జరుగుతుందని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని బూరగాం గ్రామ సచివాలయం పరిధిలో పథకం లబ్ధిదారులతో సమావేశాన్ని శనివారం నిర్వహించారు. సచివాలయం పరిధిలో 38 మందికి జగనన్న శాశ్వత గృహహక్కు పట్టాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మిడి రామదాసు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకే శవపాత్రో, ప్రత్యేక ఆహ్వానితుడు దుర్గాసి ధర్మారావు, మండల రైతు సంఘం అధ్యక్షుడు మడ్డు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతాయుతంగా పనిచేయాలి



నియామకపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ దానయ్య

మందస: గ్రామ వలంటీర్లు బాధ్యతాయుతంగా పని చేయాలని ఎంపీపీ డొక్కరి దానయ్య, జెడ్పీటీసీ సవర చంద్రమ్మ సూచించారు. మండలంలోని సిరిపురం పంచాయతీలో నూతనంగా ఎంపికైన వలంటీర్లకు నియామక పత్రాలను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందరినీ సమన్వయం చేసుకుని విధులు నిర్వహించాలని సూచించారు. బాధ్యతగా పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొర్నాని ఆదినారాయణ, ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావు, సర్పంచ్‌లు గుసిరి వెంకటరావు, మజ్జి కుమారచంద్ర, జె.పురుషోత్తం, నాయకులు దల్లి జానకిరావురెడ్డి, సూర్యనారాయణ సాహు, సవర బాలకృష్ణ, అడతాల మనోజ్‌కుమార్, పులారి తవిటయ్య పాల్గొన్నారు.

అహోబిలస్వామి రాక రేపు

మందస: త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్‌స్వామి ప్రధాన శిష్యులు త్రిదండి అహోబిలరామానుజ జీయర్ స్వామి ఈనెల 9వ తేదీ ఉదయం 10 గంటలకు మందస రానున్నారు. పట్టణంలోని శ్రీవాసుదేవ పెరుమాళ్‌స్వామి ఆలయాన్ని చిన్నజీయర్‌స్వామి జీర్ణోద్ధారణ చేశారు. అప్పటి నుంచి మందసలో వైభవంగా వాసుదేవుని బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. దీనిలో భాగంగా అహోబిలస్వామి శ్రీవాసుదేవుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం బ్రహ్మోత్సవాల నిర్వహణపై చర్చిస్తారు. భక్తులు పాల్గొని పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్
- టెక్కలిలో గడప గడపకూ మనప్రభుత్వం



టెక్కలి: స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

టెక్కలి: వైఎస్సార్‌సీపీ హయాంలో అర్హులందరికీ నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నట్లు ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. టెక్కలి మేజర్ పంచాయతీ గ్రామ సచివాలయం-4 పరిధి చేరీవీధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం స్థానికులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. సాంకేతిక కారణాలతో నిలిచిపోయిన సంక్షేమ పథకాలను తక్షణమే మంజూరు చేసే విధంగా గ్రామ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎ.సరోజనమ్మ, పీఏసీఎస్ చైర్‌పర్సన్ పి.జనకమోహన్‌రావు, సర్పంచ్ జి.సుజాత, ఎంపీటీసీ పి.హేమలత, వార్డు సభ్యులు పి.రమణబాబు, టి.లోకేష్, సీనియర్ నాయకుడు చింతాడ గణపతి, వర్తక సంఘం అధ్యక్షుడు వి.గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ అందజేత

కోటబొమ్మాళి మండలం తాటిపర్తి గ్రామానికి చెందిన రెడ్డి పాపయ్యకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.70 వేల చెక్కును ఆయన కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ చేతుల మీదుగా శనివారం అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీకి చెందిన రెడ్డి లక్ష్మణ్‌తో పాటు నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

టెక్కలి రూరల్: తమను ప్రభుత్వ కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని టెక్కలి నియోజకవర్గ 108 సిబ్బంది కోరారు. ఈ మేరకు శనివారం ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌ను కలిసి సమస్యలు వివరించారు. దీనిపై అయన స్పందించి సమస్యలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని తెలియజేశారు. కార్యక్రమంలో 108 సిబ్బంది డి.శ్రీనివాస్, జి.ఆదినారాయణ, బి.రమణ, కె.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట



విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ దాస్ తదితరులు

సోంపేట: విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ అన్నారు. మండలంలోని ఇస్కలపాలేం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అందజేసిన ట్యాబ్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బైజూస్ కంటెంట్‌ను ఉపయోగించుకొని ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ మడ్డు రాజారావు, సర్పంచ్ అంకమ్మ, హెచ్‌ఎం కె.జయలక్ష్మి, పీఎంసీ చైర్మన్ ఢిల్లీశ్వరి, పార్టీ నాయకులు బి.రామారావు, బి.మంగయ్య, ధర్మారావు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

యూనిఫామ్‌ల వితరణ



చిన్నారులకు దుస్తులు అందజేస్తున్న సర్పంచ్ భారతి

కోటబొమ్మాళి: మండలంలోని సరియాపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో 20 మంది చిన్నారులకు సర్పంచ్ పిట్ట భారతి యూనిఫామ్‌లను వితరణగా శనివారం అందజేశారు. కార్యక్రమంలో కార్యదర్శి నరేష్, వెల్ఫేర్ అసిస్టెంట్ రవిశంకర్, కన్వీనర్ లచ్చుమయ్య తదితరులు పాల్గొన్నారు.

సౌత్‌జోన్ పోటీలకు గౌరీనాయక్



గౌరీనాయక్‌ని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రబీన్‌కుమార్‌పాఢీ తదితరులు

ఇచ్ఛాపురం: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఏ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని గౌరీనాయక్ యూనివర్సిటీ స్థాయి సౌత్‌జోన్ ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.రబీన్‌కుమార్ పాఢీ తెలిపారు. ఈ మేరకు కళాశాల ఆవరణలో శనివారం అభినందించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పి.రామకృష్ణ, డా.నిత్యానంద్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ రాజలక్ష్మి

ఇచ్ఛాపురం: క్రీడలతో మానసిక ఉల్లాసం లభిస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. పట్టణంలోని మున్సిపల్ బాలికోన్నత పాఠశాల ఆవరణంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బ్యాడ్మింటన్ పోటీలను శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షుడు ఎం.నవీన్‌కుమార్, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ దక్కత కృష్ణమూర్తి, సీనియర్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు కృష్ణయ్య, సురేష్, మదన్ పాల్గొన్నారు.

వేగవంతంగా ఇళ్ల నిర్మాణాలు



ఇచ్ఛాపురం: మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రాజలక్ష్మి



వజ్రపుకొత్తూరు రూరల్: పథకాలను వివరిస్తున్న మల్లేశ్వరరావు

ఇచ్ఛాపురం: వైఎస్సార్, జగనన్న కాలనీల్లో వేగవంతంగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి సూచించారు. మున్సిపాలిటీ పరిధిలోని రత్తకన్న లే అవుట్‌లో లబ్ధిదారులతో అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. లేఅవుట్లకు సంబంధించి అన్నిరకాల వసతులు కల్పిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో హౌసింగ్ డీఈ రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్, హౌసింగ్ ఏఈ ఎం.వి.ప్రసాద్, ఎలక్ట్రికల్ ఏఈ గోవిందరావు, మెప్మా సీఎంఎం జానకిరామారావు తదితరులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు రూరల్: ప్రతి పేదవాడికీ సొంత ఇల్లు ఉండాలనే సీఎం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సోషల్ డవలప్‌మెంట్ స్పెషలిస్టు సీహెచ్ మల్లేశ్వరరావు అన్నారు. మండలంలోని వజ్రపుకొత్తూరు మహిళ సమైక్య భవనంలో సచివాలయ ఉద్యోగులు, గ్రామ వలంటీర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.1.80 లక్షల ఆర్థిక సాయంతో పాటు ఇసుక, సిమెంట్‌ను తక్కువ ధరలకు అందిస్తోందన్నారు. కార్యక్రమంలో ఏవో మంగరాణి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

కన్నయ్య ఫౌండేషన్ ఉదారత

వజ్రపుకొత్తూరు రూరల్: పేద, మధ్య తరగతి విద్యార్థులకు కన్నయ్య ఫౌండేషన్ చేయూతనివ్వడంతో పాటు సామాజిక కార్యక్రమాలు చేపడుతోందని చారిటీ వ్యవస్థాపకులు సనపల రాధాకాంత్ సుజాత అన్నారు. మండలంలోని నువ్వులరేవులో శనివారం మొక్కలను ఉచితంగా పంపిణీ చేయడంతో పాటు పాఠశాలకు రూ.10 వేలు విలువ చేసే సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూలకు 28 మంది హాజరు

కాశీబుగ్గ: పలాస రెవెన్యూ డివిజన్ పరిధి నాలుగు ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో ఖాళీగా ఉన్నటువంటి అంగన్‌వాడీ ఆయా, కార్యకర్తల పోస్టులకు శనివారం ఇంటర్వ్యూలు పూర్తి చేశారు. పలాస ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో సీతారామ్మూర్తి ఇంటర్వ్యూలు చేపట్టారు. ఇచ్ఛాపురం అర్బన్ 10, ఇచ్ఛాపురం రూరల్ 11, మందస 3, కాశీబుగ్గ ప్రాజెక్టు పరిధిలో 4గురు అభ్యర్థుల చొప్పున హాజరయ్యారు. నిర్వహణలో శ్రీకాకుళం పీడీ కార్యాలయం పీవో తులసీలక్ష్మి, కాశీబుగ్గ పీవో శార్వాణి, మందస ఐసీడీఎస్ పీవో వసుంధరదేవి, కాశీబుగ్గ సూపర్‌వైజర్ దున్న సునీత తదితరులు హాజరయ్యారు.

పనులు వేగవంతం చేయాలి

సోంపేట: సోంపేట రూర్బన్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా పరిషత్ సీఈవో ఆర్.వెంకటరామన్ అన్నారు. స్థానిక పంచాయతీరాజ్ కార్యాలయంలో ఇంజినీరింగ్ అధికారులు, ఎంపీపీ, జెడ్పీటీసీలతో సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పథకం కింద పూర్తైన పనులకు నిధులు విడుదల చేయాలన్నారు. ప్రారంభించని పనులకు కొత్తగా టెండర్లు పిలవాలని సూచించారు. సమావేశంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, మండల కమిటీ అధ్యక్షుడు తడక జోగారావు, పంచాయతీరాజ్ ఎస్‌ఈ వీఎస్ఎన్ మూర్తి, ఈఈ ఎం.శ్రీనివాస్‌కుమార్, డీఈ శ్రీరాములు, ఎంపీడీవో బి.వెంకటరమణ, ఏఈ కె.రమేష్, ఈవోపీఆర్డీ టి.వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి సహకరించాలి

సోంపేట: గ్రామాల అభివృద్ధికి ప్రజలు సహకరించాలని సర్పంచ్‌లు కోరారు. మండలంలోని పలాసపురంలో సర్పంచ్ తడక జోగారావు, జింకిభద్రలో సర్పంచ్ తామాడ పద్మావతి ఆధ్వర్యంలో గ్రామసభలు శనివారం నిర్వహించారు. సమావేశాల్లో సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నియామక పత్రాలు అందజేత

నందిగాం: మండలంలో నూతనంగా నియామకమైన వలంటీర్లకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ నడుపూరు శ్రీరామ్మూర్తి నియామక పత్రాలను శనివారం అందజేశారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో కాపు తెంబూరు సర్పంచ్ పోలాకి మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్ల స్థలాలు

నందిగాం: వైఎస్సార్‌సీపీ హయాంలో అర్హులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయడం జరుగుతోందని ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి అన్నారు. మండల కేంద్రంలోని సచివాలయంలో సర్పంచ్ జడ్యాడ రమణమ్మ ఆధ్వర్యంలో జగనన్న సంపూర్ణ గృహహక్కు పథకంలో భాగంగా లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేసే కార్యక్రమం శనివారం నిర్వహించారు. స్థానిక నాయకులు జడ్యాడ జయరాం, అంబోడి విష్ణు, పంచాయతీ కార్యదర్శి లత, ఇంజినీరింగ్ అసిస్టెంట్ షర్మిల పాల్గొన్నారు.

అభివృద్ధిపై సమీక్ష

కోటబొమ్మాళి: మండలంలోని కురుడు పంచాయతీ అభివృద్ధిపై పంచాయతీ కార్యదర్శి మొబినిషా వార్డు సభ్యులతో శనివారం సమీక్ష నిర్వహించారు. అభివృద్ధి, పారిశుద్ధ్య కార్యక్రమాలకు నిధుల వినియోగంపై ఎంపీడీవో ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో ఎంపీటీసీ చుక్క లోకనాథం, వార్డు సభ్యులు రొక్కం ఆదిబాబు, దండాసి సింహాచలం పాల్గొన్నారు.

సచివాలయాలతో ప్రజల వద్దకే పాలన

కవిటి: గ్రామ సచివాలయాలతో ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన వచ్చిందని ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ నర్తు రామారావు అన్నారు. మండలంలోని కొజ్జీరియా గ్రామ సచివాలయాన్ని శనివారం ఆయన సందర్శించారు. సచివాలయ సేవలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగులు చిత్తశుద్ధితో పనిచేసి, ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పాడ నీల, సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా అందజేత



బీమా చెక్కు అందజేస్తున్న దృశ్యం

టెక్కలి: మండలంలోని బూరగాం గ్రామానికి చెందిన జనపాన రాజేశ్వరి భర్త శివయ్య ఇటీవల మరణించడంతో వైఎస్సార్ బీమా పథకం ద్వారా మంజూరైన రూ.లక్ష చెక్కును శనివారం ఆమెకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎల్.సంజీవరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు జె.తిరుమలరెడ్డి, వెల్ఫేర్ సహాయకుడు ఎం.వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి జి.గణపతి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

కంచిలి: పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని వైఎస్సార్‌సీపీ నాయకుడు డొక్కరి బలరాం అన్నారు. మండలంలోని ఎస్‌ఆర్‌సీపురం పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య పనులు శనివారం నిర్వహించారు. పనులను ఉప సర్పంచ్ చక్రమహంతి బాబూరావు పర్యవేక్షించారు.

తృటిలో తప్పిన ప్రమాదం



ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ఎగసిపడుతున్న మంటలు

కవిటి: స్థానిక మండల పరిషత్ కార్యాలయం రోడ్డు మార్గంలో అగ్నికుల క్షత్రియ కల్యాణ మండపం సమీపంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ శనివారం మంటలు ఎగసిపడడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. నిత్యం రద్దీగా ఉండే ఈ మార్గంలో ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ప్లాస్టిక్ వ్యర్థా లు పేరుకుపోయాయి. స్థలాభావం సమస్యతో వాటిని తగలబెట్టేందుకు ప్రయత్నించారు. మంటలు కాస్త పెరిగి పక్కనే ఉన్న కొబ్బరిమట్టలకు వ్యాపించాయి. దీంతో ట్రాన్స్‌ఫార్మర్‌కు కూడా మంటలు అందుకునే సమయంలో సబ్‌స్టేషన్‌కు ఫోన్‌చేసి విద్యుత్ సరఫరా నిలుపుదల చేశారు. అనంతరం బకెట్లతో నీటిని చల్లి మంటలు ఆర్పివేశారు. దీంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు.

పింఛన్లు పెంపు.. ఆనందం రెట్టింపు



టెక్కలి: సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ తదితరులు

టెక్కలి: మేజర్ పంచాయతీ పరిధిలోని పింఛన్‌దారులంతా స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం శనివారం నిర్వహించారు. పింఛన్ పెంపుపై కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, ఎంపీపీ ఎ.సరోజనమ్మ, సర్పంచ్ గొండేల సుజాత, ఎంపీటీసీలు పి.హేమలత, వి.శ్రీధర్‌రెడ్డి, వార్డు సభ్యులు డి.గురివినాయుడు, కె.తిరుమల, డి.ధర్మారావు, టి.లోకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: స్థానిక 1, 2 సచివాలయాల పరిధిలో కొత్తగా మంజూరైన పింఛన్లను వైస్ ఎంపీపీ బోయిన నాగేశ్వరరావు, సర్పంచ్ కాళ్ల సంజీవరావులు శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ ఈవో ఆర్.యోగేశ్వరరావు, ఉప సర్పంచ్ అనపాన బాలకృష్ణ, వెల్ఫేర్ అసిస్టెంట్లు మాధవి, చంద్రకళ, వార్డు సభ్యుడు డబ్బీరు ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి రూరల్: మండలంలోని రావివలస గ్రామంలో నూతనంగా మంజూరైన పింఛన్లను ఎంపీపీ ఆట్ల సరోజనమ్మ చేతులమీదుగా శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పింఛన్‌దారులు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ సర్లాన బాలకృష్ణ, వైస్ ఎంపీపీ ఎం.కిషోర్, నాయకులు సర్లాన సుధాకార్, పంచాయతీ కార్యదర్శి మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

కాశీబుగ్గ: మున్సిపాలిటీ పరిధిలోని 31 వార్డులకు సంబంధించిన కొత్త ఫించన్లను స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు చేతులమీదుగా శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో రూ.100 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మీసాల సురేష్‌బాబు, కౌన్సిలర్లు గుజ్జు జోగారావు, శిష్టు గోపి, బళ్లయ్యనాయుడు, పిచ్చుకల అజయ్, బాలకృష్ణ, కో-ఆప్షన్ సభ్యులు బమ్మిడి సంతోష్, రోణంకి శ్రీనివాసరావు, శర్వాణ రవి, దున్న సత్యం తదితరులు పాల్గొన్నారు.



కోటబొమ్మాళి: పింఛన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం



టెక్కలి రూరల్: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం



కాశీబుగ్గ: కొత్త పింఛన్లు పంపిణీ చేస్తున్న చైర్మన్ గిరిబాబు తదితరులు

ఇన్‌స్పైర్ అవార్డులకు విద్యార్థులు



అవార్డుకు ఎంపికైన సోనియాను అభినందిస్తున్న చైర్మన్ కృష్ణమూర్తి

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని ఏడు పాఠశాలల విద్యార్థులు ఇన్‌స్పైర్ అవార్డులకు ఎంపికైనట్లు విద్యాశాఖ ఒక జాబితా శనివారం విడుదల చేసింది. వీరిలో లొద్దపుట్టి హైస్కూల్ నుంచి మేరుగు ఇందు, కొత్త శాసనాం జెడ్పీ హైస్కూల్ నుంచి దక్కత రాణీరెడ్డి, బిర్లంగి జెడ్పీ హైస్కూల్‌కు చెందిన చినపాన శివశంకర్, ధర్మపురం హైస్కూల్‌కు చెందిన బడే శ్రీనివాస్, నందికి ప్రణ్య, ఇచ్ఛాపురం గర్ల్స్ హైస్కూల్ నుంచి కోట మధుమతి, డబ్బూరు వైష్ణవి, బడియా దీపిక, ఏపీ మోడల్ స్కూల్ నుంచి అనపాన వికాశ్, సత్యసాయి ప్రాథమికోన్నత పాఠశాల నుంచి ముడిసి సోనియాలు ఎంపికై నట్లు ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు తెలియజేశారు. వీరిని పలువురు అభినందించారు.

ఆర్బీకే పరిశీలన



సమస్యలు తెలుసుకుంటున్న ప్రత్యేకాధికారి అలివేలుమంగమ్మ

కవిటి: స్థానిక రైతు భరోసా-2 కేంద్రాన్ని మండల ప్రత్యేకాధికారి కె.అలివేలు మంగమ్మ శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి తహసీల్దార్ పడాల రామచంద్రరావు, ఈవోపీఆర్డీ శివాజీపాణిగ్రాహితో కలిసి ఈ ఏడాది ఖరీఫ్ ధాన్యం కొనుగోలు రికార్డులను పరిశీలించారు. ఎంతమంది రైతుల నుంచి ఎన్ని క్వింటాళ్ల ధాన్యం కొన్నారు. ఈ కొనుగోళ్లకు సంబంధించి ఎదురవుతున్న సమస్యలపై ఆరా తీశారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ సహాయకుడు బెందాళం శ్రీకల్యాణ్, పీఏసీఎస్ కొనుగోలు కేంద్రం ఇన్‌ఛార్జి వంజరాన రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై అప్రమత్తత అవసరం



కొండపూరులో అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

వజ్రపుకొత్తూరు రూరల్: పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని వజ్రపుకొత్తూరు పీహెచ్‌సీ వైద్యాధికారి షేక్ సందాని భాషా అన్నారు. మండలంలోని నువ్వులరేవు, కొండపూరు, పెద్దబొడ్డపాడు, వజ్రపుకొత్తూరు, చినవంక గ్రామాల్లో చిన్నారులకు టీకాలను శనివారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల్లో రోగ నిరోధక శక్తి పెంచేందుకు టీకాలను అందిస్తున్నామన్నారు. చిన్నారుల ఆరోగ్యంపై అవగాహన ఉండాలని సూచించారు. తల్లిపాల ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

వన భోజనానికి ప్రత్యేక ఆహ్వానాలు



మాజీ ఎంపీ కణితి విశ్వనాథంకు ఆహ్వానం పలుకుతున్న నాయకులు

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి చినబడం మామిడితోటలో నిర్వహించనున్న కళింగ సంక్షేమ సంఘ వన భోజనానికి తరలిరావాలని ప్రముఖులకు ఆహ్వానం పలుకుతున్నారు. దీనిలో భాగంగా మాజీ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ కణతి విశ్వనాథం, మాజీ ఎమ్మెల్యే దువ్వాడ నాగావళి, డాక్టర్ శారదాతో పాటు పలువురికి శనివారం ఆహ్వానాలు అందించారు. కార్యక్రమంలో దువ్వాడ హేమబాబుచౌదిరి, దువ్వాడ శ్రీకాంత్, దువ్వాడ జీవితేశ్వరరావు, బడ్డ నాగరాజు, దువ్వాడ శ్రీహర్షం, ఎండుదొర, సాసుమాన లోకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


పీహెచ్‌సీ పరిశీలన



పీహెచ్‌సీని పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో మీనాక్షి

మందస: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎం అండ్‌హెచ్‌వో బి.మీనాక్షి శనివారం పరిశీలించారు. కిడ్నీ సంబంధిత వ్యాధులపై వైద్యాధికారి డాక్టర్ మద్దిల సంపత్‌రావును అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది పనితీరు వివరాలను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు జరిగేటట్టు చూడాలన్నారు. పీహెచ్‌సీలో జరుగుతున్న నిర్మాణ పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయనతో పాటు వైద్యాధికారి డాక్టర్ ఎం.శైలజ, సిబ్బంది డి.మంగమ్మ, జి.హేమలత, టి.లీలారాణి, సుజాత, నాగరాజు తదితరులు ఉన్నారు.

రైస్ కార్డుల పంపిణీ



రైస్ కార్డులు అందజేస్తున్న దృశ్యం

వజ్రపుకొత్తూరు రూరల్: మండలంలోని గరుడభద్ర గ్రామ సచివాలయంలో లబ్ధిదారులకు రైస్ కార్డులను సర్పంచ్ గూడ గిరిజ చేతుల మీదుగా శనివారం అందజేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులందరికీ నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గూడ ఈశ్వరరావు, వీఆర్వో గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.